ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 09
సంచిక : 71
పేజీలు : 4

శనివారం 11 అక్టోబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**టీ మీడియా, అక్టోబర్ 10, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి క్రాస్ రోడ్ లోని 33/11 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ ఇంజనీర్ జి.ప్రీతి తెలిపారు. 11 కె వి విశ్వనాథపల్లి ఫీడర్ పరిధిలో గల విశ్వనాధపల్లి, బంజర ,గేట్ కారేపల్లి, దుబ్బతండ, కొత్త కమలాపురం, పాత కమలాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు(2 గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని ఆమె కోరారు.



# దక్షిణ అయోధ్యకు 'నూతన శోభ'

## భద్రాద్రి రామాలయం అభివృద్ధి వేగం

- టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో మంత్రితుమ్మల





**టీ మీడియా ,అక్టోబర్ 10,హైదరాబాద్:**
దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామ చంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం..**

ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన..**

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం

మిగతా 2లో...

## మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డికి పొంగులేటి శుభాకాంక్షలు



**టీ మీడియా ,అక్టోబర్ 10 ,హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి 94వ జన్మదినాన్ని శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిపొంగులేటి పూల బొకే అందజేసి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రశంసించారు. ఆయన దీర్ఘాయుష్మాన్ కావాలని, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## రిజర్వేషన్ల చట్టబద్ధతలో కాంగ్రెస్ వైఫల్యం




మాజీ ఎంపీ నామనాగేశ్వరరావు

3లో...

## డ్రైనేజీలో దిగబడిన శ్రీ చైతన్య స్కూల్ బస్సు

- రెండు గంటలపాటు చిన్నారుల నిరీక్షణ
- యాజమాన్యం నిర్లక్ష్యం



**టీ మీడియా ,అక్టోబర్ 10 ,మధిర :**
శ్రీ చైతన్య స్కూల్ బస్సు సాయంత్రం విద్యార్థులను తమ ఇంటి వద్ద దింపడం కొరకు వెళుతున్న తరుణంలో మధిర పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ లో సెంట్రల్ డ్రైనేజ్ కోసం తీసిన కాలువలో బస్సు దిగబడింది.రెండు గంటల పాటు శ్రమించినను బస్సు కాలువ నుండి రాకపోవడంతో చిన్నారులు ఇంటికి వెళ్లే అవకాశం లేక ఇబ్బందులకు గురయ్యారు. చిన్నారులు అందుబాటులో ఉన్న ఫోన్లతో తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించగా తల్లిదండ్రులు బస్సు దిగబడిన ప్రాంతానికి చేరుకొని స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యం వలెనే పిల్లలు ఇబ్బంది పడుతున్నారని , బస్సు దిగబడిన వెంటనే రెండో బస్సు పంపించి తమ ఇళ్లకు చిన్నారును పంపించి ఉంటే బాగుండేదని,రెండు గంటలు రోడ్డుపై నిల్చోబెట్టి ఇబ్బంది పెడతారా

3లో...

# రౌడీ ప్రభుత్వ టీచర్

## కాకర్స్ సిండి కేట్‌లో చేరనందుకు దాడి



**టి మీడియా,అక్టోబర్ 10,ఖమ్మం :**
జిల్లా ను అభివృద్ధి లో నడిపేందుకు ముగ్గురుమంత్రులు శ్రమిస్తుంటే వారి పెరు చెప్పి కొంతమంది దందాలు కు తెరలేపారు.వారి లో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.క్రాకర్స్ దందా నడుపుతున్న ప్రభుత్వ టీచర్ లక్షన్ దౌర్జన్యానికి పాల్పడిన ఓ వీడియో , ఆడియో వైరల్ గా మారింది.అలిస్యంగా వెలుగు చూసింది. నెలకొండ పల్లి మండలం సుద్దేపల్లిలో పనిచేస్తున్న లక్ష్మణ్ అనే ప్రభుత్వ టీచర్ క్రాకర్స్ విషయంలో తాను నిర్ణయించిన ధరకే అమ్మాలని బలవంతం చేసే రఘునాద పాలెం మండలం వెంకటాయపాలెం వద్ద ఉన్న హెూల్ సెల్ షాప్ అతని పై ఈ నెల 6 న దాడి చేసారు.భూతులు తిట్టారు.అందుకు సమందించిన ఆడియో వైరల్ అవుతుంది. తనకు పోలీసులు , రాజకీయ పార్టీ నేతల పలుకుబడి ఉందని .. మాట వినకపోతే అంతు చూస్తానంటూ హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం.ఇతను ముదిగొండ కు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అనుచరుడు గ పేరున్న వ్యక్తికి బంధువు.ఇతను దోర్జన్యం చేసిన ప్రాతలోని షాప్ సమీపం లో బినామి క్రాకర్స్ షాప్ ఉంది.దాడికి గురి అయిన షాప్ యాజమాని లక్ష్మణ్ బినామి షాప్ కంటే తక్కువ రేట్లు కు ఇస్తానని కరపత్రం వేసాయటం టీచర్ కోపానికి కారణం అయింది.ఘటన జరిగిన ప్రదేశం కు కూత వేటు దూరం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉంది.దాడి చేసిన రోజు ప్రభుత్వ వర్కింగ్ డే కావడం గణనర్హం.ఇది ఇల ఉంటే ఓపెన్ స్కూల్ సేంటర్ ఇంచార్జ్ గ ఉన్న లక్షన్ పై పలు అవినీతి,అక్రమాల ఆరోపణలు ఉన్నాయి.

# రెనాల్ట్ రెనాల్ట్ నిస్సాన్‌కు 65 మంది యస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక

**టి మీడియా,అక్టోబర్ 10,ఖమ్మం :**

ప్రముఖ అంతర్జాతీయ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ కు తమ కళాశాలకు చెందిన 65 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు. ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఆశించారు.రెనాల్ట్ నిస్సాన్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించ తగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. ప్రొడక్షన్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 136 మంది ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా 112 మంది రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 65 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆధాయంగా 3.0 లక్షలు అందుకుంటారని తెలిపారు.సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్, ఏ.ఐ. ఆధారిత ఎలక్ట్రికల్ రంగాలు ఆధునిక టెక్నాలజీని శాసిస్తున్నాయని, గడచిన దశాబ్దంలో జరిగిన మార్పులలో ఎలక్ట్రికల్ మరియు వాహన రంగాలు ప్రముఖంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. వాహనాల తయారి, స్పేర్స్, బ్యాటరీలు అందించే రినాల్ట్ నిస్సాన్ వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని, ఎంపికైన విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆశించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టాలెంట్ ప్రో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్స్ యమ్. ప్రకాష్ మణి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ పాల్గొన్నారు.





# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- ర్యాలీ చేపట్టిన బీసీ సంఘాలు

**టి మీడియా, అక్టోబర్ 10,పినపాక ప్రతినిధి:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం ఆఫీస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది.నేతలు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొని బీసీల హక్కుల కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,బీసీలు ఈ దేశ నిర్మాణానికి వెన్నెముకలాంటి వారని, వారికి సరితూగే రిజర్వేషన్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం ప్రభుత్వాల రాజ్యాంగబద్ధ బాధ్యత అన్నారు.బీసీ సమాజం ఇక మౌనం పాటించదని, తక్షణమే రిజర్వేషన్ అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీసీ సంక్షేమ సంఘం ప్రధాన సలహాదారులు జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూడటాన్ని మానుకోవాలని,సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా మాత్రమే బీసీ సమాజ అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ప్రభుత్వాలు మాటలతో కాకుండా చేతలతో రుజువు చేయాలన్నారు.బీసీ సంక్షేమ సంఘం మణుగూరు మండల కోశాధికారి పొదిల వీరబాబు మాట్లాడుతూ, మణుగూరు నుండి మల్లేపల్లి దాకా బీసీ సమాజం ఒక్కటై గళం ఎత్తితే, ఏ ప్రభుత్వం అయినా వినక తప్పదని,మేము అడుగుతున్నది మా హక్కు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు బాసెట్టి కవిత, మహిళా అధ్యక్షురాలు, జయమ్మ, రోహిణి, శిరీష, శాంతమ్మ, బుర్ర సదానందం, ముత్యం రమేష్, పెనుగొండ రవి, బొల్ల గోపి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.






# విఠల్ రావు నగర్‌లో సింగరేణి వైద్యశిబిరం

**టి మీడియా, అక్టోబర్ 10,పినపాక ప్రతినిధి:**

సింగరేణి సేవా సమితి మరియు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మండలంలోని విఠల్ రావు నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.బొగ్గు గనుల పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 155 మంది మహిళలు, పురుషులు, వృద్ధులు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు . ప్రజలకు సాధారణ వ్యాధులకు , రక్తపోటు, చక్కెర వంటి వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులు అందజేశారు.ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ మాట్లాడుతూ, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు ఇంటిపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించినందుకు సింగరేణి వైద్య బృందాన్ని అభినందించారు.ఈ శిబిరంలో డాక్టర్ బెనర్జీ , స్టాఫ్ నర్స్ అనంతలక్ష్మి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ కె.వి. మారీశ్వరరావు,ఏరియా ఆసుపత్రి సిబ్బంది రమ, రాము, భాను, విఠల్ రావు నగర్ గ్రామస్థులు, శ్రీరామ్ యూత్ పాల్గొన్నారు.



# దివ్యాంగుల పట్ల ఉదార స్వభావం

- జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,ఇల్లెందు :**

మానసిక దివ్యాంగుల పట్ల ఉదార స్వభావం కలిగి ఉండాలని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మిషన్ స్కూల్ వద్ద గిరిజన బాలికల వసతి గృహం నందు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానసిక రోగుల పట్ల ఉదారత స్వభావం కలిగి ఉండాలని, సేవా భావంతో మెలగాలన్నారు. సంఘంలో గాని, కుటుంబంలో గానీ, విద్యార్థిని విద్యార్థుల్లో గాని, అలాంటి వ్యక్తులు ఉన్నట్లయితే వారికి సాయం అందించాలన్నారు.



# వివోఏల సమస్యలు పరిష్కరించాలి

**టీ.మీడియా,అక్టోబర్ 11,చింతూరు:**

చింతూరుమండల వెలుగు వివోఏ లా మండల మహా సభ కీ వివోఏ లా నాయకులు గొర్రె లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ మండల మహాసభ కి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ వెలుగు వివోఏ లా సమస్య లు కూటమి ప్రభుత్వం పరిష్కరించాలి. వివోఏలకు 5 జి స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలి. పని భారాన్ని తగ్గించాలి. హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలి. కనీస వేతనం అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వివో ఏలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. అనంతరం వెలుగు వివోఏలా యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బంగారు కొండ. కార్యదర్శిగా గొర్రె లక్ష్మయ్య. కోశాధికారిగా కుర్సం రాధా. వీరితో పాటు మరో ఎనిమిది మందిని మండల కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల మహాసభలో చింతూరు సీఐటీయూ మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ పాల్గొన్నారు.



# రద్దుచేసిన రైళ్లు పునరుద్ధించాలి

- రైల్వే డీఆర్ఎంకు వినతి

**టీ మీడియా, అక్టోబర్ 10, సింగరేణి (కారేపల్లి) :**

డోర్నకల్– భద్రాచలం రోడ్ రైలు మార్గంలో కరోనా సమయంలో రద్దుచేసిన రైళ్లను వెంటనే పునరుద్ధించాలని కోరుతూ రైల్వే డీఆర్ఎం గోపాలకృష్ణకు శుక్రవారం సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. కారేపల్లి రైల్వే స్టేషన్ ను డీఆర్ఎం పరిశీలించారు. కరోనా సమయంలో డోర్నకల్–భద్రాచలం రోడ్, మణుగూరు–కాజీపేట జంక్షన్ ప్యాసింజర్ రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని ఆ రైళ్లను పునరుద్ధరించాలని,అలాగే డోర్నకల్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడుస్తున్న రైళ్లకు ఈ రైలు మార్గంలో ఉన్న అన్ని స్టేషన్లలో హాల్టింగ్ కల్పించాలని కోరుతూ డీఆర్ఎం ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సురేందర్ మనియార్, తురక నారాయణ, బిచ్యా నాయక్, తోగర శ్రీను పాల్గొన్నారు.



# దక్షిణ అయోధ్యకు నూతన"శోభ

(మొదటిపేజీ తరువాయి..)

సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

**టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.



# ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత

**టీ మీడియా , అక్టోబర్ 10, మహబూబాబాద్ :**
తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ అనంతారం పాఠశాల నందు ఎన్.ఎం.ఎం.ఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణ మూర్తి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. పూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతో స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను మరియు వారికి కావాల్సిన కనీస సౌకర్యాలను అందిస్తున్నామని దాని ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఎందరో పూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సేవలను పొంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అదే విధంగా ఈ విద్యార్థిని విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని సంకల్పంతో అందజేయడం జరిగిందని దానిని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మరియు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాకుబ్, శ్రీనివాస్ మరియు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి

**టీ మీడియా, అక్టోబర్10,ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొండాపురం గ్రామంలో పిడుగు పడి ముర్రం సమ్మయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. గురువారం కొండాపురం గ్రామ శివారులోని చలక సమీపంలో పశువులను మేపటానికి వెళ్ళాడు.మధ్యాహ్నం సమయంలో వర్షం కురుస్తుండగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురై శరీరం మీద అక్కడక్కడ గాయాలై స్పృహ కోల్పోయాడు.అది తెలుసుకొని మృతునికి వరుసకు కొడుకు అయిన ముర్రం విద్యాసాగర్ తండ్రి ఎర్రయ్య, గ్రామం కొండాపురం,అను వ్యక్తి మృతుడిని చికిత్స నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలంలోని నిమ్స్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా మృతుడు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలుసమయంలో చనిపోయినాడని వైద్యులు ధృవీకరించినారు.ముర్రం విద్యాసాగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేటున్నారు.



# డ్రైనేజీలో దిగబడిన శ్రీ చైతన్య స్కూల్ బస్సు

(మొదటిపేజీ తరువాయి..)

అని తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు బస్సులు లేకుండా స్కూల్ యాజమాన్యం ఏం చేస్తుందని ప్రశ్నించారు.

**సిబ్బంది డ్రైవర్ మధ్య వాగ్వాదం**

బస్సు డ్రైనేజీ కాలువ నుండి బయటకు రాకపోవడంతో చైతన్య స్కూల్ సిబ్బంది ఒకరు బస్సు డ్రైవర్ ని పక్కకు తీసుకెళ్లి పిల్లలను ఇంటివద్ద దింపడానికి అయ్యే ఖర్చు నువ్వు భరించాలని అన్నాడు. బస్సు డ్రైవర్ వెంటనే నేను కావాలని బస్సు కాలువలో దింపలేదని నేనెలా ఆకర్చు బరాయిస్తారని వాదనకు దిగాడు.అంతటితో మరో సిబ్బంది ఆ వాగ్వాదాన్ని ఆపినట్లు సమాచారం.

# రిజర్వేషన్ల చట్టబద్ధతలో కాంగ్రెస్ వైఫల్యం

**మాజీ ఎంపీ నామనాగేశ్వరరావు**

**టీ మీడియా ,అక్టోబర్ 10, ఖమ్మం:**
బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో. 9పై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయమై నామ స్పందిస్తూ బీసీల హక్కులు, అవకాశాలను రక్షించాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి పదహారు మంది ఎంపీలు వుండి కూడా బీసీ రేజర్వేషన్ల విషయమై ఏనాడు కూడా పార్లమెంట్ ను



స్తంభింపజేయలేదని, కనీసం వారి హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రెండు పార్టీలు కూడా బీసీ లను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల ద్వంద వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పార్లమెంటులో చట్టం ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కేసీఆర్ సూచనలు మేరకు బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సక్రమంగా సిద్ధం చేయకపోవడం, చట్టపరమైన ప్రక్రియలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు బీసీ వర్గాల అభ్యున్నతి పేరుతో గొప్ప హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను మరిచిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గంలో ముందుకు సాగకపోవడం వల్ల బీసీ వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటోందని మాజీ ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులు, ప్రయోజనాలను కాపాడే దిశగా సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గౌరవం, హక్కులు రెండూ సమానంగా లభించాయి. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ నిర్లక్ష్యం తాలూకు చీకట్లు కమ్ముకుంటున్నాయన్నారు. బీసీల హక్కులు, గౌరవం రక్షించడంలో బిఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

# నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు

- సమాచార హక్కు చట్టం అమలు బాధ్యత
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**టీ మీడియా ,అక్టోబర్ 10 మహబూబాబాద్ :**
అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా



పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.
ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారుసమాచార హక్కు చట్టం - 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదారులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి
హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దూరమౌతున్న ప్రభుత్వ పాఠశాలలు

- మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,నల్లగొండ :**
విద్యలో అంతరాలు పెరిగిపోయాయని, ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి క్రమ క్రమంగా దూరం అవుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. యూటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు నాగటి నారాయణ మూడో వర్ధంతి సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా సామాజిక న్యాయం అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యా ద్వారానే అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ విద్యని బలోపేతం




చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా సామాజిక అసమానతల రూపుమాస్తాయన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష టెట్ పాస్ కావాలనడం సరైంది కాదన్నారు. విద్యా హక్కు చట్టంలో 23 సవరణను సరి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, రాష్ట కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, వేదిక అధ్యక్షుడు అంజిరెడ్డి, తెలుగు విజ్ఞాన వేదిక అధ్యక్షుడు రాఫెల్, టాప్రా అధ్యక్షుడు శ్యాంసుందర్, సాహితీ మండలి గౌరవ అధ్యక్షుడు కుకడాల గోవర్ధన్, టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శులు, మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# యూరియా అమ్మ కాల పరిశీలన

## జిల్లా వ్యవసాయ అధికారి

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,మధిర:**
శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఖమ్మం డి. పుల్లయ్య మధిర మండలంలోని మాటూరు గ్రామంలో మాటూరు రైతు వేదికలో జరుగుతున్న యూరియా అమ్మ కాలనీ పరిశీలించడం జరిగింది. రైతులు దఫ దపాలుగా యూరియా వేసుకోవాలన అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఇప్పుడు క్లస్టర్ స్థాయిలోనే యూరియా అమ్మకాలు చేపడుతున్నామని చెప్పారు. మధిర సొసైటీ కింద ఎక్కువ గ్రామాలు ఉన్న కారణంగా కొత్తగా సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా అమ్మకాలు చేపడుతున్నామని చెప్పారు. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా మరియు నానో డి ఎ పి వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను, నానో యూరియా వాడటం వలన పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని, నానో యూరియాను ఎంపిక చేసిన కలుపు మందులలో కలిపి పిచికారి చేయవచ్చునని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ గారు రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# సమాచార హక్కు చట్టం శక్తివంతమైన సాధనం

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**టీ మీడియా ,అక్టోబర్ 10,భద్రాద్రి కొత్తగూడెం:**
ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా



నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్‌లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో బీసీ సంఘాల ధర్నా

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,మునుగోడు :**
బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్పా బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదన్నారు. చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్ల జీఓపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా నిరసిస్తుందని, ఇది బీసీ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పైకోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీజేపీ నేతలు రాష్ట్ర గవర్నర్‌ను కలిసుంటే గవర్నర్ సానుకూల నిర్ణయం



తీసుకునే వాడని, బీజేపీ ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్, యువజన సంఘం కార్యదర్శి అనగంటి కృష్ణ, సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, తోట నర్సింహా చారి, ఈదులకంటి కైలాసం, మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, మాలిగా యాదయ్య, బొడ్డు నాగరాజు, జిట్టగొని యాదయ్య, నేరటి మల్లేష్ యాదవ్, మంటిపెల్లి లక్ష్మణ్, జనిగల ముత్యాలు, సైదులు, కృష్ణ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,సూర్యాపేట :**
సోమవారం నాటికి సూర్యాపేట జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలుగకుండా మౌళిక వసతులు ఏర్పాటు చేసి సోమవారం లోపు ప్రారంభించాలన్నారు. ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సమావేశానికి డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, డీసీఓ పద్మ, డీఏఓ శ్రీధర్ రెడ్డి, ఏపీడీ సురేష్, ఏడీఎం బెనర్జీ, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# కురవిలో దొంగల హల్చల్

**టీ మీడియా ,అక్టోబర్ 10 ,కురవి :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోసొసైటీ బ్యాంక్ రూములలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. శ్రీ వీరభద్రస్వామి ఆలయ సమీపంలో సాయిఆటోమొబైల్, శ్రీవినాయక ఫొటోస్ అండ్ రేడియం వర్క్స్, హెచ్‌ఆర్ సెల్ మార్ట్ లలో దొంగలు పడ్డారు. ఈ షాపుల వెనుక వైపు ఉన్న తలుపులను బద్దలు కొట్టి సాయిఆటోమొబైల్ షాపు కౌంటర్ నుండి సుమారుగా పదివేల రూపాయల నగదును అపహరించారు. మిగతా రెండు షాపులలో తలుపులను ధ్వంసం చేసి చోరీకి



యత్నించారు. ఈ సందర్భంగా సాయి ఆటోమొబైల్ షాపు యజమాని బజ్జూరి పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ కురవిలో ఇలాంటి చోరీలు గతంలోనూ జరుగాయని, కానీ ఆ..చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించకపోవడంతో పునరావృతం అవుతున్నాయన్నారు. చోరీలకు పాల్పడుతున్న వారిని తక్షణమే గుర్తించి, ఇలాంటి చోరీలను అదుపు చేయాలని, లేనట్లయితే భవిష్యత్తు లో మరింత పెద్ద నేరాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కురవి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.